**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 288 | మంగళవారం 20-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఇక.. మహిళా ఫైర్‌ఫైటర్లు

**ప్రభుత్వానికి అగ్నిమాపక శాఖ ప్రతిపాదన**

**హైదరాబాద్, మే 19 :** రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బంది నియామకానికి కసరత్తు ప్రారంభమైంది. పోలీస్ నియామకాల మాదిరిగానే అగ్నిమాపక శాఖ పోస్టుల భర్తీలోనూ మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు అగ్నిమాపక శాఖ అధికారులు తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీనికి ఆమోదం లభిస్తే... వచ్చే నోటిఫికేషన్ నుంచి అగ్నిమాపక శాఖ నియామకాల్లో మహిళలకు రిజర్వేషన్ అమల్లోకి రానుంది. అగ్నిమాపక శాఖలో విధులు నిర్వర్తించాలంటే శారీరక దృఢత్వంతోపాటు కఠినమైన ఫిట్‌నెస్ పరీక్షలు పాస్ కావాలి.. దీన్ని దృష్టిలో పెట్టుకొని అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బందిని నియమించడం లేదు. అయితే ఇతర దేశాలు, రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసిన తెలంగాణ అగ్నిమాపక శాఖ అధికారులు.. ఫైర్‌ఫైటర్లుగా మహిళలకూ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి నివేదించారు.



- బీఆర్ఎస్ హయాంలో పోడు భూములివ్వమంటే దాడులు
- మేం భూములు పంచడమే కాక ఉచిత సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం
- కడుపు నిండా విషం ఉన్న వారికి సర్కారు చేసే మంచి కనిపించదు
- లబ్ధిదారులకు గుర్తుంటే చాలు.. సోషల్ మీడియా సన్నాసులు లెక్కేకాదు
- రూ.12,600 కోట్లతో 2.70 లక్షల మంది రైతులకు
- ఇందిర సౌర గిరి జలవికాసం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ జిల్లా మాచారంలో జలవికాసం పథకం ప్రారంభం
- మంత్రులతో కలిసి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి సీఎం
- ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు.. పట్టువస్త్రాల సమర్పణ

# నాడు బేడీలు..
# నేడు వెలుగులు

**మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్, మే 19:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు బేడీలు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు అదే పోడు రైతులకు తాము భూములు పంచడమే కాకుండా.. ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇచ్చి పండ్లతోటలు పెంచే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం రూ.12,600 కోట్లతో ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారంలో ఈ ప?థకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 27 మంది రైతుల పండ్ల తోటలకు ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో 2.70 లక్షల మంది రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇదే కాకుండా అచ్చంపేట నియోజకవర్గంలో వచ్చే వంద రోజుల్లో విద్యుత్ మోటార్లను తొలగించి కేవలం సోలార్ ఆధారిత పంపు సెట్లు వందశాతం బిగించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే కొత్తగా వచ్చిన ఐఏఎసను డిప్యుటేషన్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఈ పథకం లబ్ధిదారుల్లో డిగ్రీ చదివిన వారిని రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు శిక్షణ ఇచ్చేందుకు పంపించాలని, వారికి గౌరవ వేతనం కూడా ఇవ్వాలని అన్నారు. సోలార్ పంపుసెట్లను రైతులు బిగించుకోవాలంటే వారికి సాగు కోసమే కాకుండా సోలార్ విద్యుత్ అదనపు ఉత్పత్తి ద్వారా నెలకు రూ.5 వేల వరకు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇందిర సౌర గిరి జలపథకాన్ని నల్లమల డిక్లరేషన్‌గా పేర్కొని.. ఈ పథకం కింద చేసే పనుల డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పి.. ఫాంహౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేసుకొని క్వింటా రూ.4200కు విక్రయించారని సీఎం రేవంత్ అన్నారు. తాము మాత్రం సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు గత వానాకాలంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 1.35 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని చెప్పారు. 16 నెలల కాలంలో వ్యవసాయానికి రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇందులో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. ఒకప్పుడువర్సిటీల్లో, కాలేజీల్లో విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేసేవారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాత్రం వరుస నోటిఫికేషన్లకు ప్రిపేర్ కావడం సాధ్యం కాదంటూ నోటిఫికేషన్లను వాయిదా వేయాలని ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్‌లో మరో లక్ష ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం కాంగ్రెస్ ప్రభుత్వమే పెంచిందన్నారు.

# భారత్.. ధర్మసత్రం కాదు!

**ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బందులు**

**శరణార్థుల అంశంపై సుప్రీం వ్యాఖ్యలు**

**ఆశ్రయం కోరిన శ్రీలంక జాతీయుడి పిటిషన్ తిరస్కరణ**



**న్యూఢిల్లీ, మే 19:** భారత్‌లో ఆశ్రయం కోరుతూ ఓ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ధర్మశాల (ఉచిత సత్రం) కాదని, ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో దేశం ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంది. అసలు ఇక్కడ స్థిరపడేందుకు మీకేం హక్కు ఉందని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఎల్‌టీటీఈతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో 2015లో ఒక శ్రీలంక జాతీయుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. 2018లో ట్రయల్ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అతన్ని దోషిగా తేల్చి, 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అయితే 2022లో అతను మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. అయితే శిక్ష పూర్తయిన వెంటనే దేశం విడిచి వెళ్లాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, తిరిగి తమ దేశానికి వెళ్తే తన ప్రాణాలకు ముప్పు అని వాదించాడు. అంతేగాక తన భార్య, పిల్లలు కూడా భారత్‌లోనే స్థిరపడ్డారని పేర్కొన్నాడు. దాదాపు మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, బహిష్కరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, తనకు ఇక్కడే ఆశ్రయం అవకాశం కల్పించాలని పిటిషనర్ అయిన శ్రీలంక తమిళుడు అభ్యర్థించాడు. పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ జరిపింది. 'ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శరణార్థులందరికీ భారత్ ఆశ్రయం ఇవ్వాలా? మేం ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బంది పడుతున్నాం. విదేశీ శరణార్థులను ఆశ్రయించేందుకు ఇదేమీ ధర్మశాల కాదు' అని జస్టిస్ దత్తా అన్నారు. రాజ్యాంగంలోని 19, 21 అధికరణలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషన్ తరఫు న్యాయవాది వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషనర్‌ను చట్టప్రకారమే కస్టడీలోకి తీసుకున్నారని, అతని నిర్బంధం ఆర్టికల్ 21ను ఉల్లంఘించ లేదని, అదేవిధంగా ఆర్టికల్ 19 అనేది భారత్ పౌరులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## హైడ్రా ఉద్యోగాలకు పోటెత్తిన నిరుద్యోగులు

హైదరాబాద్ సిటీ/కేపీహెచ్‌బీ కాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి): హైడ్రాలో డ్రైవర్లుగా చేరేందుకు నిరుద్యోగులు పోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి చేరుకుని దరఖాస్తులతో బారులు తీరారు. గంటల తరబడి లైనులో నిరీక్షించి వాటిని అందజేశారు. సంస్థలోని విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల పర్యవేక్షణ తదితర విభాగాల్లోని వాహనాలను నడిపేందుకు 200 మంది డ్రైవర్లు కావాలంటూ నోటిఫికేషన్ విడుదల అయింది. 2022-23లో కానిస్టేబుల్ పరీక్షలు రాసి.. తక్కువ మార్కులతో ఉద్యోగాలకు దూరమైన వారికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నట్టు అందులో పేర్కొన్నారు. 19, 20 తేదీల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించగా.. సుమారు 850 మంది దరఖాస్తు చేశారని హైడ్రా వర్గాలు తెలిపాయి. రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ తుది ఫలితాల జాబితా ఆధారంగా.. అందులో పేర్లున్న వారి నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించారు.

### 3 రోజుల్లో 11 మంది పాక్
## గూఢచారుల అరెస్ట్

**పంజాబ్, హరియాణా, యూపీలో అదుపులోకి**




న్యూఢిల్లీ, మే 19: పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత పాక్ గూఢచర్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై పోలీసులు దృష్టి సారించారు. దేశవ్యాప్తంగా అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. గడిచిన మూడు రోజుల్లోనే 11 మంది 'పాక్ గూఢచారుల'ను అరెస్ట్ చేశారు. భారతదేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో హరియాణాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాతోపాటు ఓ సెక్యూరిటీ గార్డు, యాప్ డెవలపర్, విద్యార్థులు, సామాన్యులు ఉన్నారు. గజాలా, యమీన్: జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన 32 ఏళ్ల వితంతువు గజాలా, యమీన్ మహమ్మద్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. యమీన్ ఆర్థిక కార్యకలాపాలు, వీసా సంబంధిత అంశాల్లో పాక్ హైకమిషన్ మాజీ ఉద్యోగి డానిషతో కలిసి పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.

తారిఫ్: నుహ్‌కే చెందిన తారిఫను కూడా పోలీసులు అరెస్టు చేశారు. పాకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తనకు సిమ్ కార్డులు అందించినట్లు విచారణలో చెప్పాడన్నారు. అతను తరచుగా పాకిస్థాన్ వెళ్లేవాడు. నౌమాన్ ఇలాహీ: ఐఎసఐ ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతున్న నౌమాన్ ఇలాహీ(24)ని పానిపట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### కేసీఆర్‌ను విచారించాకే
# కాళేశ్వరం నివేదిక!

- విచారించకుండా అభియోగాలు మోపడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్న అభిప్రాయం
- కాళేశ్వరం విచారణలో కీలక మలుపు
- విచారణ గడువు 2 నెలలు పొడిగింపు

**హైదరాబాద్, మే 19:**



కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణాల్లో కీలక భూమిక పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశాకే... జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఈనెలాఖరున కమిషన్ గడువు ముగియనుంది. కేసీఆర్‌తో పాటు గత సర్కారులో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటలను విచారించకుండానే కమిషన్‌కు లభించిన పత్రాల ఆధారంగా వారి పాత్రను నిర్ధారిస్తూ నివేదికను వారం రోజుల్లోపు ఇవ్వాలని కమిషన్ యోచించింది. ఈనెల 22వ తేదీ తర్వాత నివేదిక ఇచ్చేయాలని కమిషన్ ఇదివరకే సంకేతాలిచ్చింది. కానీ ఆకస్మాత్తుగా కమిషన్ విచారణ గడువును జూలై 31 దాకా పొడిగిస్తూ సోమవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా జీవో జారీ చేశారు. కాగా ఒక వ్యక్తిపై అభియోగాలు నమోదు చేస్తున్నప్పుడు... ఆ అభియోగాలపై సదరు వ్యక్తి సంజాయిషీ చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వాలని సహజ న్యాయసూత్రాలు చెబుతున్నాయి. దాంతో ఆ న్యాయసూత్రాలను అనుసరించే కేసీఆర్‌ను విచారణకు పిలిచి, ఆయన అభిప్రాయాలు తీసుకున్నాకే ముందుకు వెళ్లాలని కమిషన్ యోచించినట్లు సమాచారం. ఆ మేరకు కేసీఆర్‌కు కమిషన్ సమన్లు పంపించే అవకాశాలున్నాయని, పంపాక వారం రోజుల్లోపు హాజరుకావాలని కమిషన్ కోరే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక ఛత్తీసగఢ్ విద్యుత్తు కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లపై విచారణ జరిపిన జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్ కూడా కేసీఆర్‌కు సమన్లు పంపించి, 'మీ మీద ఫలానా వ్యక్తులు ఆరోపణలు చేశారు... వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేయడానికి మీకు అవకాశం ఇస్తున్నాం' అంటూ ఆయన సమన్లు పంపించారు. అయితే విచారణ పూర్తికాకుండానే దోషిగా ప్రకటించేలా జస్టిస్ నర్సింహారెడ్డి ప్రకటనలు చేశారంటూ కేసీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## చెంచుబిడ్డల అరెస్టు.. సీఎం నిరంకుశత్వానికి నిదర్శనం

**తక్షణమే వారిని విడుదల చేయాలి**

**కాంగ్రెస్ అసమర్థ పాలనను**

**ప్రజలు గుర్తిస్తున్నారు: హరీశ్‌రావు**




హైదరాబాద్, మే 19 : నల్లమల బిడ్డనంటూ గొప్పలు చెప్పుకొనే సీఎం రేవంత్‌రెడ్డి.. తనను కలిసేందుకు వచ్చిన అమాయక చెంచుబిడ్డలను అరెస్టు చేయించడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించడమే ప్రజా పాలనా..? అంటూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రసంగంలో తమ పరిపాలన ప్రయోజనాలను ప్రజలు పదేపదే గుర్తుచేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నారన్నారు. హామీలు అమలు చేయడం లేదని కాంగ్రెస్ అసమర్థ పాలనను పదేపదే గుర్తుచేసుకుంటున్నది మాత్రం వాస్తవమని హరీశ్ ఎద్దేవా చేశారు. విద్యాభరోసా పేరిట రూ.5 లక్షల కార్డు కోసం విద్యార్థులు... 2 లక్షల ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, పింఛన్లు ఎప్పుడు పెంచుతారా? అని వయోవృద్ధులు, దివ్యాంగులు ఎదురు చూస్తు న్నారన్నారు. నాగర్‌కర్నూల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరేందుకు ప్రయత్నించిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదని, తమ సంక్షేమం కోసం ఐటీడీఏ పీవోగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడంలో తప్పేముందని ప్రశ్నించారు.



# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

### సన్నాహాల్లో మూవీ బృందం




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ–÷–వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ–జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷–లాన్ చేస్తున్నట్టు–గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

### శర్వానంద్‌తో మరోమారు

# అనుపమ జోడీ

### సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.






### అమ్మా,నాన్నల విడాకులు

# తీవ్రంగా కలచివేసింది

### నటి శృతిహాసన్ మనోగతం

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రు తి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీక్రి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను‘ అని చెప్పారు.

# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్టలు

### థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ ‘మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్‘ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.

తొవ్వ


సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

మంగళవారం 20 మే 2025 — పేజీలు 2

# సీలింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు

2

- హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు
- 2008లోనే హైకోర్టు ఆదేశాలు
- రిజిస్ట్రేషన్ల రద్దుకు కలెక్టర్ ఆదేశాలు
- కొత్తపల్లిలోని సర్వే నెం. 175, 197, 198లో 476 రిజిస్ట్రేషన్లు రద్దు



**కరీంనగర్ మే 19 :**
జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తపల్లిలో సీలింగ్ పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి రియల్ మాఫియా, దళారులు అధికారులతో కలిసి లక్షల్లో దండుకున్నారు. ఈ అక్రమాలపై ముప్పై ఏళ్ల క్రితమే కొందరు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ విచారణ జరిపించి అవి సీలింగ్ భూములని తేల్చిచెప్పారు. ఆ భూముల్లో ఎలాంటి లావాదేవీలు చేయవద్దని హైకోర్టు అధికారులను ఆదేశించింది. కొందరు వ్యక్తులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో ఆ వ్యవహారం వాయిదాల్లో నానుతూ వచ్చింది. భూముల వ్యవహారం కోర్టులో ఉండగానే కొందరు రియల్ వ్యాపారులు రంగప్రవేశం చేసి అధికారులు, ఇతరుల అండతో ఆ భూముల్లో 476 రిజిస్ట్రేషన్లు చేసి జేబులు నింపుకున్నారు. మళ్లీ ఈ వ్యవహారాన్ని కొందరు లోకాయుక్త దృష్టికి తీసుకువెళ్లగా లోకాయుక్త కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ భూములను సీలింగ్ భూములుగా పేర్కొంటూ కలెక్టర్ ఆయా రిజిస్ట్రేషన్లను రద్దు చేయాల్సిందిగా గంగాధర సబ్ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# జీవకోటికి బతుకు భయం

## - అభివృద్ధి పేరిట విధ్వంసం

## - తరిగిపోతున్న పచ్చదనం - 22న ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం

**నస్పూర్, మే 19:** భూమి మీద ప్రతీ జీవికి ఒక ప్రత్యేక ఉంది. ఈగ, దోమ, గద్ద, ఎద్దు, నత్త, పీత సూక్ష్మజీవులు ఎంతో కొంతప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఇవన్నీ పరోక్షంగా ఒకదా నికొకటి ఆధారపడి జీవిస్తూ ప్రకృతిలో ఆహ్లాదాన్ని నింపుతూ వాటి ధర్మాన్ని అవి నిర్వర్తిస్తున్నాయి. మానవుడి విలాసవంత మైన జీవితం ప్రకృతిని శాసిస్తు న్నందున మానవ మనుగడ తో జీవ వైవిధ్యం ప్రశ్నార్ధకంగా తయారైంది. జీవ వైవిధ్యానికి ఆయువు పట్టుగా నిలిచిన అడవులు, నీటి ఆవాసాలు ధ్వంసమై పోతున్నాయి. వీటిపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నర్ధాకంగా తయారైంది. పులులు, రుతలు, ఎలుగు బంట్లు, జింకలు, మనుబోతులు, నీలుగాయి, రాబందులు, సీతాకొకచిలు కలు, బట్టమేక పిట్టలు, ఊర పిచ్చుకలు, పాలపిట్టలు, అడవి పావురాలు, రకరకాల అడవి కోళ్లు, తదితర పక్షులు కనిపించకుండా పోయా యి. ఈ నెల 22 బుధవారం ప్రపంచ జీవవైవిధ్య సంర క్షణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం.. జీవ వైవిద్యాన్ని కాపాడేందుకు ఐక్య రాజ్య సమితి 1992లో బ్రెజిల్ రాజధాని రియో డి జెనేరియోలో తొలిసారిగా జీవ వైవి?ధ్య దినోత్సవాన్ని నిర్వహించింది. 2012లో హైదరాబాద్‌లో 11వ జీవ వైవిధ్య సదస్సు నిర్వహించగా ఇందులో 193 దేశాలకు చెందిన ప్రతిని ధులు పాల్గొని జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రతిన బూనాయి. భారత ప్రభుత్వం 2002లో జీవ వైవిధ్య చట్టాన్ని తీసుకువచ్చింది. వన్యప్రాణులను వేటాడే వేటగాళ్లకు బయోడైవర్సిటీ యాక్ట్-2002 ప్రకారం నాన్ బెయిలబుల్ శిక్షలను విధించే అవకాశం ఉంటుంది. మంచిర్యాల జిల్లాలో లక్షకు పైగా హెక్టార్ల అటవీ విస్తీర్ణం కలిగి ఉండగా ఎన్నో జీవజాతులకు అనుకూలంగా ఉన్నది.

### - పచ్చదనం పెరగాలి..

అటవీ సంపద తరిగిపోవడం వలన పక్షులకు, జంతువుల సహజ సిద్ధమైన ఆవాసాలు కోల్పోయి వాటి జీవన విధానానికి ముప్పు వాటిల్లడంతో అంతరించి పోతున్నాయి. భూగోళంపై జీవిస్తున్న అన్ని జీవకోటి ప్రాణులతో మానవుడికి ప్రత్యక్షంగానో, పరోక్షంగా సంబంధాలు ఉన్నాయి. మానవుడి దెబ్బకు పుడమి పేగు తెంచుకుని అడవులపై ఆధారపడి జీవిస్తున్న చాలా ప్రాణులు కనుమరుగవుతున్నాయి. అభివృద్ధి పేరిట సాగుతున్న విధ్వంసం కారణంగా నేడు భూతా పం విపరీతంగా పెరుగుతోంది. మానవాళి చర్యల కారణంగా ఓజోన్ పొర చిద్రమవుతూ భూగోళాన్ని మరింతా వేడి పుట్టిస్తోంది. అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతున్న మనం జీవ వైవిధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఎన్నో పర్యావరణ సమస్యలను, భయంకర విపత్తులను కారణమవుతున్నాం. జీవ వైవిధ్య సమతుల్యంగా ఉంటేనే మానవుడి జీవనం ముందుకు సాగుతుంది. పచ్చదనం పెంపునకు, జంతుజాలాన్ని కాపాడేందుకు కృషి చేసిప్పుడే జీవివైవిధ్యం వర్ధిల్లుతుంది.



# చిన్న ముల్కనూర్ లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- అన్ని హంగులతో కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..
- నెరవేరిన గౌడ కులస్తుల చిరుకాలకోరిక..





**చిగురుమామిడి మే 19:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. అద్భుతంగా నిర్మించిన ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన ఏడు గుంటల పావు స్థలంలో 4సంవత్సరాల కాలంలో దాదాపు కోటి రూపాయలతో భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.106మంది సభ్యత్వం కలిగిన గౌడ సంఘం సభ్యులమంతా ఐకమత్యంతో భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.దశాబ్దాల కల నెరవేరిందని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు.ఎల్లమ్మ తల్లికి బోనాలు,పోచమ్మ తల్లికి బోనాలు,జోగు తిరుగుట తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్ర గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మాజీసర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ పెసరి జమున రాజేశం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సాంబారి కొమురయ్య,గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరి వెంకటేశం,బుర్ర తిరుపతి, నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్, పైడిపల్లి నరేష్ రంగు లక్ష్మయ్య మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మే 22 నుంచి మే 28 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**13 పరీక్ష కేంద్రాలలో 4230 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు**



**పెద్దపల్లి మే -19:**

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు

- హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు
- 2008లోనే హైకోర్టు ఆదేశాలు
- రిజిస్ట్రేషన్ల రద్దుకు కలెక్టర్ ఆదేశాలు
- కొత్తపల్లిలోని సర్వే జుాం. 175, 197, 198లో 476 రిజిస్ట్రేషన్లు రద్దు

**కరీంనగర్ మే 19 :**

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తపల్లిలో సీలింగ్ పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి రియల్ మాఫియా, దళారులు అధికారులతో కలిసి లక్షల్లో దండుకున్నారు. ఈ అక్రమాలపై ముప్పై ఏళ్ల క్రితమే కొందరు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ విచారణ జరిపించి అవి సీలింగ్ భూములని తేల్చిచెప్పారు. ఆ భూముల్లో ఎలాంటి లావాదేవీలు చేయవద్దని హైకోర్టు అధికారులను ఆదేశించింది. కొందరు వ్యక్తులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో ఆ వ్యవహారం వాయిదాల్లో నానుతూ వచ్చింది. భూముల వ్యవహారం కోర్టులో ఉండగానే కొందరు రియల్ వ్యాపారులు రంగప్రవేశం చేసి అధికారులు, ఇతరుల అండతో ఆ భూముల్లో 476 రిజిస్ట్రేషన్లు చేసి జేబులు నింపుకున్నారు. మళ్లీ ఈ వ్యవహారాన్ని కొందరు లోకాయుక్త దృష్టికి తీసుకువెళ్లగా లోకాయుక్త కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ భూములను సీలింగ్ భూములుగా పేర్కొంటూ కలెక్టర్ ఆయా రిజిస్ట్రేషన్లను రద్దు చేయాల్సిందిగా గంగాధర సబ్ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

**మూడు సర్వే నంబర్లు.. 456 రిజిస్ట్రేషన్లు**

కొత్తపల్లి శివారులోని సర్వే నంబర్ 175, 197, 198 భూములకు సంబంధించిన దాదాపు 465 రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు జారీ చేశారు. ఆ భూములు సీలింగ్ లాండ్ కిందకు వస్తాయని, అందులో రిజిస్ట్రేషన్లు చేయవద్దని 1995లో ఒక ఫిర్యాదుపై విచారణ చేయాలని అప్పటి కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ చేసిన కలెక్టర్ ఆ భూములన్నీ సీలింగ్ పరిధిలో ఉన్నట్టు హైకోర్టుకి నివేదించారు. దీంతో హైకోర్టు ఆ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని జిల్లా యంత్రాంగానికి సూచింది. ఆ సమయంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కోర్టుని ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆ భూములు విచారణ దశలోనే కొనసాగుతున్నాయి. ఆ కేసు అలా పెండింగ్ లో ఉండగానే కొంతమంది వ్యక్తులు ఆ భూముల్లో యథేచ్ఛగా లావాదేవీలు జరుపుతున్నారు.

**లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఫిర్యాదుతో..**

భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై లోక్‌సత్తా ఉద్యమ సంస్థ 2015 సంవత్సరంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన లోకాయుక్త ఆ భూములకు సంబంధించిన లావాదేవీలపై పూర్తి వివరాలు తమకి సమర్పించాలని ఆదేశిస్తూ, ఇక ముందు ఎలాంటి లావాదేవీలు జరపవద్దని రెవిన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. లోకాయుక్త సూచన మేరకు ఆ మూడు సర్వే నంబర్లలో అప్పటివరకు జరిగిన లావాదేవీలను లోకాయుక్తకు రెవిన్యూ శాఖ సమర్పించింది. అనంతరం ఆ భూముల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖకు రెవిన్యూ శాఖ సూచించింది. ఇంతలో లోకయుక్తాకు ఫిర్యాదు చేసిన లోక్ సత్తా ఉద్యమ సంస్థ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మరణించడం, లోకాయుక్తలో విచారణ ఆగిపోవడం కబ్జారాయుళ్లకు కలిసి వచ్చింది. ఇదే అదునుగా గంగాధర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొంతమంది అవినీతి అధికారులు సీలింగ్ ల్యాండ్ కేసు విచారణను తొక్కిపెట్టి, యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేయడం ప్రారంభించారు. దీంతో 476 డాక్యుమెంట్లు చేతులు మారాయి. ఈ క్రమంలో లోకాయుక్తా తిరిగి విచారణ వేగవంతం చేసింది. నిషేధం ఉన్న భూముల్లో రిజిస్ట్రేషన్లు యథావిధిగా జరుగుతున్నాయని గమనించి 2024లో మళ్లీ రెవిన్యూశాఖను హెచ్చరించింది. తక్షణం రిజిస్ట్రేషన్లు నిలిపివేయాల్సిందిగా రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించమని రెవెన్యూశాఖకు సూచించింది. ఇప్పటివరకు చేసిన లావాదేవీలన్నింటినీ రెండు రోజుల్లో రద్దు చేయాలని కరీంనగర్ ఆర్డీవో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖకు 2024 నవంబరు 14న లేఖ రాశారు. ఆర్డీవో లేఖ రాసి ఆరు నెలలు గడిచినా రిజిస్ట్రేషన్ల శాఖ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇదే విషయాన్ని ఆర్డీవో లోకాయుక్తాకు తెలియజేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన లోకాయుక్త తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించింది. రంగంలోకి దిగిన కలెక్టర్ పమేలా సత్పతి కొత్తపల్లిలోని సర్వేనంబర్లు 175, 197,198లో ఉన్న భూముల్లో ఇప్పటివరకు జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్లను రద్దు చేయాల్సిందిగా జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా గంగాధర సబ్‌రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా భూముల్లో జరిగిన 476 డాక్యుమెంట్లు తక్షణం రద్దు కానున్నాయి. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌లో ఉన్న భూముల వివరాలను జిల్లా రిజిస్ట్రేషన్ శాఖకు, రెవిన్యూ శాఖకు అందించింది. ఆ భూముల్లో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని ఎప్పటికప్పుడు ఆ శాఖని హెచ్చరించింది. 1998, 2011, 2016, 2017, 2018లలో ఎనిమిది సార్లు రిజిస్ట్రేషన్ శాఖను రెవిన్యూ శాఖ అప్రమత్తం చేసింది. రిజిస్ట్రేషన్ల శాఖలోని కొంతమంది అవినీతి అధికారుల కారణంగా ఆ భూముల్లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వందలాది డాక్యుమెంట్లు చేతులు మారాయి. రిజిస్ట్రేషన్ల శాఖ నిర్లక్ష్యం, అవినీతి అధికారుల బరితెగింపు వల్ల వందలాది కుటుంబాలు రోడ్డున పడనున్నాయి.

# భూ సారానికి జీలుగు పంట ఎంతో ముఖ్యం..

**పాలకుర్తి , రైతు వేదికలోజీలుగు విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొవ్వ , పాలకుర్తి ప్రతినిధి మే 19:**



భూసారానికి జిలుగు పంట ఎంతో అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు . సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికద్వారా గు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా నేల నాణ్యత మెరుగవుతుంది. ఇవి పోషక విలువలతో కూడిన ఆహారధాన్యాలుగా ఉపయోగపడతాయి. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలా ఈ విత్తనాలను సబ్సిడీతో అందిస్తున్నాం. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు..ముఖ్యంగా పచ్చిరొట్ట పంటలు (జీలుగు వంటి వాటి) సాగుతో నేల ఉరుగుజ్జుపడుతుంది, మన్నెం ఫలవంతంగా మారుతుంది. ఇదొక ఆహార భద్రతా పంటగా కూడా పనిచేస్తుంది. అందుకే ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీతో ఈ విత్తనాలను అందిస్తోంది. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల సాగుపై సాంకేతిక మార్గదర్శకాలను అధికారులు అందజేశారు..

# ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్యా .



**తొవ్వ ,మంచాల ,మే 20:** ప్రభుత్వ పాటశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్ చిందం శ్రీశైలం నూకంమల్లేష్ నూకంజంగయ్య మహారాజ్ యూత్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు సోమవారం ఆరుట్ల గ్రామం ప్రభుత్వ పాఠశాల జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నర్సరీ నుండి ఇంటర్మీడియట్ దాకా మన ఆరుట్ల పాటశాలలో అందుబాటులో ఉందని పాఠశాలలో నాణ్యమైన విద్యా శిక్షణ అనుభవం కలిగిన ఉపాధ్యాయ మేధ సంపత్తి తో అద్భుతవమైన ఫలితాలు రాబోతున్నాయని అన్నారు . ప్రైవేటు స్కూలు దీటుగా మన ప్రభుత్వ బడిని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శి అజిత్ రెడ్డి విద్యా కమిషనర్ ఆకునూరి మురళి ఎంతో కృషి చేస్తున్నారన్నారు విద్యా కమిటీ సభ్యులు బీసీ రోడ్డు లైబ్రరీ పోకో కోకో కోర్టు వాలీబాల్ కోర్ట్ క్రికెట్ కోర్ట్ కిచెన్ షెడ్ గేట్లు పచ్చదనం నిండుగా చెట్లు పెట్టడానికి స్కూల్ వాతావరణం మంచి పిల్లల భవిష్యత్ కోసం అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ ప్రేమరు స్కూల్ హెచ్ఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త చాటాలి

**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం ఎమ్మెల్యే యశస్వనిరెడ్డి , కాంగ్రెస్ నేతలు**




**తొవ్వ ,ప్రతినిధి ,మే 19:**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు . సోమవారం తొర్రురు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి పాల్గొన్నారు..ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తోంది. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తిమేరకు కృషి చేయాలని . కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని . ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ముందుకు వెళ్లాలి అని అన్నారు..ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తొర్రురు పట్టణం మండలంలో పార్టీని శక్తివంతంగా నిలబెట్టేందుకు గ్రామాల వారీగా కార్యవర్గాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రతి కార్యకర్త లో సాన్నిహిత్యం పెంపొందించి, బూత్ స్థాయిలో పార్టీ




మద్దతుదారులను సమీకరించడం మా లక్ష్యం. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలన్నదే ప్రధాన ధ్యేయం అని అన్నారు..మహబూబాబాద్ జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రతి మండలంలో తగిన సమన్వయంతో సమీకృతంగా పని చేయడం ద్వారా పార్టీని తిరిగి బలోపేతం చేయవచ్చు. యువతకు ప్రాధాన్యం ఇస్తూనే అనుభవజ్ఞుల సహకారం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందున వచ్చే ఎన్నికల్లో విజయం సాధించగలగాలని విశ్వాసం ఉంది అని చెప్పారు..ఈ సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువనాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

TUESDAY

20-05-2025

# వ్యక్తిగత సహాయకులు పరమేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు




**తొవ్వ ,ప్రతినిధి ,మే 19:**
తన వ్యక్తిగత సహాయకులు పరమేష్ తండ్రి కొలనుపాక.సిద్దులు దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని కురుంబ సభ్యులను పరామర్శించారు సోమవారం జనగాం మండలం వడ్లకొండ గ్రామానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి , నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు ,ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల ప్రవేశ అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**తొవ్వ ,ప్రతినిధి ,మే 19:**
మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్లో ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూఓ శ్రీనివాస రావు, ఆర్ఎల్సీ రమేష్ లాల్ హట్కె, ప్రిన్సిపాల్లు జి. శ్రీనివాస్ రావు, ఎం.డి రహీం, వనజ, రిజ్వానా, స్వప్న పాల్గొన్నారు.

# కొత్తగూడ లో తునికాకు అక్రమ తరలింపు

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న డీసీఎం ఫొటోస్

తొవ్వ ,కొత్తగూడ ,మే 19:
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రాంపూర్ నుండి అక్రమంగా తరలిస్తున్న తునికాకు డీసీఎంను %ూ26ూూ%6369 పట్టుకున్నట్టు సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అవుతున్నాయి అక్రమంగా డిసిఎం లో లోడు చేస్తుండగా అటవీశాఖ అధికారులకు తెలియడంతో అడవిలో దాచిపెట్టడంతో సదురు కాంట్రాక్టర్ తోబేరసారాలు జరిగినయని అవి బెడిసి కొట్టడం తో తునికాకు అక్రమం బయటకు వెలుగుచూసిందని ఇటీవల కాలంలో కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ వ్యాపారాలు యదేచ్చగా సాగుతున్నట్టు ప్రజలు అనుకుంటున్నారు .

# ప్రైవేట్ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ

## రుసుముల పట్టికను బహిరంగంగా పెట్టాలి

**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబంధనలను ఆచరించాలి**

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**



**తొవ్వ ,ప్రతినిధి ,మే 19:**
ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అందించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ఆసుపత్రికి వచ్చినవారందరికి కనిపించేవిదంగా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు.
సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబందనలను అనుసరించి మాత్రమే రుసుములను తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోని అందరికీ కనిపించే విధముగా ప్రదర్శించాలని పేర్కొంటూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబంధనలను ఉల్లంగించినట్లైతే అట్టి ఆసుపత్రులకు షో కాజ్ నోటీసులను జారీ చేసి వారి అనుమతి పత్రాలను రద్దు చేయడం కానీ లేక అపరాధ రుసుములను విధిస్తామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, స్కానింగ్ చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు విధిగా పెట్టాలని, ఫామ్ -%ఫ్% లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలుపుతూ ఫామ్ -%ఫ్% ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఈ తనికీల కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ఈఓ లోక్య, ఎల్డి.కంప్యూటర్ లు అరుణ్ మనోహర్ , సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి చెందిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 05 నుంచి 19- వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, GECO విజయకుమారి హాజరై విద్యార్థినీల యాక్టివిటీస్ పరిశీలించి బహుమతులు ప్రధానం చేశారు .